


# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


వ్యాపారులపై వేధింపులు, సాధింపులేంటి జగన్ - దూండీ రాకేష్ 6

గెలిచాక విధ్వంసం.. ఓడేముందు విజన్!!
అంతే.. జగన్ అలో లైపు 11


# సీమ నీటిఘోష పట్టని జగన్





- సీమలో సిద్ధం సభ పెట్టి సాగునీటి ప్రాజెక్టుల ఊసెత్తని సీఎం
- సీమ రాత మార్చేది నీళ్ళు, నిధులు, విద్య, ఉద్యోగాలేనని భావించి పనిచేశా
- అభివృద్ధికి, దోపిడీకి తేడా గుర్తించాలి
- లేపాక్షి నాలెడ్జ్‌హబ్‌లో రూ.10 వేల కోట్ల భూముల్ని రూ.500 కోట్లకే దోచేసే యత్నం
- వాలంటీర్లకు మంచి భవిష్యత్‌నిస్తా, వైసీపీ కోసం పనిచేయొద్దు
- వివేకా హత్యపై చర్చకు నేను సిద్ధం... జగన్ సిద్ధమా.?
- వివేకా హత్యపై గ్యాగ్ ఆర్డర్ తెచ్చింది ఎవరు
- సీబీఐపై కేసులు పెట్టిందెవరు?
- పెనుకొండ రా.. కదలిరా సభలో చంద్రబాబు

2

వివేకా హత్యపై సాక్షి పత్రికలో వచ్చిన కథనాన్ని సభలో చూపించి మరీ చర్చకు సై అంటూ చంద్రబాబు సవాల్

## కౌంట్‌డౌన్ కామెంట్రీ



విశాఖ అభివృద్ధికి సంబంధించిన విజన్ విశాఖ డాక్యుమెంట్‌ను సీఎం జగన్ మంగళవారం విడుదల చేస్తారు. అనంతరం ప్రాజెక్టుల పెట్టుబడులపై పాల్గొనబోతున్నట్లుగా చెప్తున్నారు.

గెలుపుగాని మొదలెట్టిన
విధ్వంసపు దురాచలు!
గెలుపులేని సమయానికి
విజను పైన అరుపులు!

ఎందన్నా.. జగనన్నా
వివేకపు వైనం..!
విచ్చేసిన వర్షీనేస్తే
మరిది యేడ పెడితివి!!

'పెట్టుబడులు' ఎగురుతుంటే
తరిమినావు వెంబడి..
సీటు దిగే వారాడికి
ఫోటోలతో పండితి!!

నీ ఎత్తని వేస్తినావు
రాజకీయ పాలాలు..
కనువిప్పుతో ఓటర్లు
కనుపులారు.. సీలాలు!!

-మనోదేవి

# బీసీల సమగ్రాభివృద్ధే లక్ష్యం

## 'జయహో బీసీ' సదస్సు నేడే!

- తెదేపా బీసీ డిక్లరేషన్ నేడు విడుదల
- సదస్సుకు హాజరుకానున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్
- డిక్లరేషన్‌పై తెదేపా, జనసేన అగ్ర నేతల సుదీర్ఘ చర్చలు

4



బ్యాక్‌బోన్ విరిచేశాడు! 8

## ఎస్.కోటలో వైసీపీకి భారీ షాక్!

- ఎమ్మెల్సీ రఘురాజు భార్య సుధారాణి సహా 150 మంది ముఖ్యనేతలు టీడీపీలో చేరిక
- పసుపుకండువాలు కప్పి ఆహ్వానించిన లోకేష్

- వివరాలు 5 పేజీలో..

## ఓటమి భయంతోనే జగన్ బరితెగింపు చర్యలు: లోకేష్

7

## నెల్లూరులో అరాచకం

టీడీపీ నేతల ఇళ్లలో తనిఖీల పేరిట పోలీసుల దౌర్జన్యం

## దేశమంతా నా కుటుంబమే

లాలూ వ్యాఖ్యలకు మోదీ కౌంటర్

- వివరాలు 17 పేజీలో..

## చట్టసభల్లో లంచం కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు మినహాయింపు లేదు

సుప్రీంకోర్టు సంచలన తీర్పు

- వివరాలు 17 పేజీలో..

## టెట్, టీఆర్టీ షెడ్యూల్ మార్చండి

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

- వివరాలు 9 పేజీలో..

## వైఎస్ వివేకాను చంపిందెవరు?

- కడప ఎంపీ సీటు కోసం అవినాష్‌రెడ్డి?
- మేనమామ కుటుంబం కోసం భారతీరెడ్డి?
- భార్య కోసం జగన్‌రెడ్డి?

- వివరాలు 4 పేజీలో..










# పెనుకొండ.. ప్రభంజనం



పెనుకొండ రా..కదలిరా సభకు మండుటెండను సైతం లెక్కచేయకుండా జనం తరలివచ్చారు. లక్షలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానుల ఉత్సాహం చూసిన టీడీపీ అధినేత ఇదే కసిని ఎన్నికల వరకు కొనసాగించాలని, సైకో రెడ్డిని సాగనంపాలని పిలుపు ఇచ్చారు. అప్పటి వరకూ ఇదే ఊపు కొనసాగించాలన్నారు. వివేకా హత్యపై తప్పుడు కథనం ప్రచురించిన సాక్షి పత్రికను సభలో చూపిస్తూ.. బాబాయ్‌ను చంపిందెవరంటూ చంద్రబాబు సవాల్ విసిరారు. రాయలసీమలో సిద్ధం సభ పెట్టి ఇక్కడి సాగునీటి సమస్యలను కనీసం ప్రస్తావించని జగన్ చిత్తశుద్ధిని చంద్రబాబు ప్రశ్నించారు.







# ఎస్.కోటలో వైసీపీకి భారీ షాక్!




- ఎమ్మెల్సీ రఘురాజు భార్య సుధారాణి సహా 150 మంది ముఖ్యనేతలు టీడీపీలో చేరిక
- పసుపుకండువాలు కప్పి ఆహ్వానించిన లోకేష్
- విధ్వంసపాలనతో ప్రజల ఆశలకు జగన్ గండి
- ఉత్తరాంధ్రకు పూర్వవైభవం తెస్తామన్న యువనేత

మంగళగిరి(చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్ ఒంటెద్దు పోకడలు భరించలేక పలు జిల్లాల్లో వైసీపీ ఖాళీ అవుతోంది. ఇక ఆ పార్టీలో ఇమడలేమంటున్న నాయకులు తెలుగుదేశం పార్టీవైపు చూస్తున్నారు. తాజాగా శృంగవరపుకోట నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సతీమణి సుధారాణి నేతృత్వంలో వివిధస్థాయిల వైసీపీ నాయకులు యువనేత లోకేష్ సమక్షంలో సోమవారం టీడీపీలో చేరారు. 15మంది సర్పంచులు, 17మంది ఎంపీటీసీలు, నిగురు కౌన్సిలర్లతో సహా 150మంది పార్టీ ముఖ్యనేతలు సోమవారం భారీగా వచ్చి ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి చేరుకున్నారు. వారందరికీ యువనేత లోకేష్ పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీతో కలసి పనిచేసేవారికి ద్వారాలు తెరిచే ఉంటాయని చెప్పారు. పార్టీలో ఇప్పటికే పనిచేస్తున్న సీనియర్లు కొత్తగా వచ్చినవారిని కలుపుకొని రాబోయే టీడీపీ గెలుపు కోసం కృషిచేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ఎస్.కోట ఎంపీపీ సండి సోమేశ్వరరావు, ఎంపీటీసీ లాగుడు లక్ష్మి, ఎంపీటీసీ సూరెడ్డ గౌరీశ్వరి, ఎంపీటీసీ-1 దాలా గిరి, ఎంపీటీసీ-2 మజ్జి దేవి, ఎంపీటీసీ-4 వారాడ సింహాచలం, ఎంపీటీసీ-5 సూరెడ్డ సునీత, ఎంపీటీసీ-6 బి.అరుణశ్రీ ఎంపీటీసీ బోడంకి వెంకటలక్ష్మి, మండల కో-ఆప్షన్ మెంబర్ షేక్ ఆలీమ్, సర్పంచ్ లు పోతనాపల్లి కనకం, రామకృష్ణ, సంతోష్ కుమారి, వొబ్బిన శ్రీరామమ్మ, లాగుడు సూర్యనారాయణ, ఎర్ర సన్యాసిరావు తదితరులు ఉన్నారు.

## అందరం కలసి అభివృద్ధి చేసుకుందాం: లోకేష్

గత ఎన్నికల్లో జగన్ కు ప్రజలు నమ్మి 151 సీట్లతో అధికారమిస్తే కోట్లాది ప్రజల ఆశలు, ఆకాంక్షలను గండికొడుతూ...ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంస పాలనకు ప్రారంభించారని యువనేత లోకేష్ మండిపడ్డారు. యువగళం పాదయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యాను. వారి కష్ట సుఖాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నా. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తా. చంద్రబాబునాయుడు వస్తున్నా మీకోసం పాదయాత్రలో పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకొని 2014-19 నడుమ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. పాదయాత్ర చేసిన జగన్ ప్రజలకు మంచి చేస్తాడని అందరూ భావిస్తే ఆయన మాత్రం విధ్వంసం, వేధింపులు, కక్ష సాధింపులకు ప్రాధాన్యత ఇచ్చారు. జగన్ పాలనలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చాక సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు తగిన గౌరవం ఇవ్వడంతోపాటు గౌరవ వేతనం పెంచుతాం. అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తాం. అందరం కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం. శంఖారావం కార్యక్రమంలో భాగంగా శృంగవరపుకోట నియోజకవర్గానికి వచ్చిన పోటెత్తిన జనాన్ని చూస్తే టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం. ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తీసుకువచ్చి స్థానిక యువతకే ఉద్యోగాలు ఇప్పిస్తాం. ఉత్తరాంధ్రకు పూర్వవైభవం తీసుకువస్తాం. టీడీపీలో పనిచేసే వారిని ప్రోత్సహిస్తామని లోకేష్ చెప్పారు.

## ఎస్.కోటను కంచుకోటగా మార్చాలి: సుధారాణి

ఎస్.కోట ఎమ్మెల్సీ ఇందుకూరి శ్రీనివాసరావు నియోజకవర్గాన్ని కంచు కోటగా మార్చేందుకు ఎమ్మెల్సీ రఘురాజు సతీమణి సుధారాణి శ్రీకారం చుట్టారు. లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరిన తర్వాత సుధారాణి మాట్లాడుతూ... వైసీపీలో ఎన్నో అవమానాలు, ఇబ్బందులు ఎదుర్కొన్నాం. మాకు అక్కడ ఎలాంటి ఆత్మగౌరవం లేదు. మా సమస్యలను జగన్ రెడ్డి ఏనాడూ పట్టించుకోలేదు. నియోజకవర్గ ఎమ్మెల్సీ ఇందుకూరి శ్రీనివాసరావు కష్టాల ఇంతకుముందు ఏడు గడిచింది. తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి ఇక్కడకు వచ్చాం. ఇక్కడ కార్యకర్తలకు గౌరవం ఉంటుంది. రాబోయే రోజుల్లో చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా చూస్తాం. విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



















# జగన్‌ను పాతాళానికి తొక్కడానికి మేం సిద్ధం

## టీడీపీకి కార్యకర్తలే బలం • రాష్ట్రంలో రాక్షస పాలన

### పెనుకొండ రా.. కదలిరా సభలో బాలకృష్ణ

పెనుకొండ(చైతన్యరథం): జగన్‌రెడ్డిని పాతాళానికి తొక్కేయడానికి టీడీపీ, జనసేన సిద్ధమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఉద్ఘాటించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా పెనుకొండలో సోమవారం రా.. కదలిరా సభలో బాలకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని స్పష్టం చేశారు. [illegible] ఎన్టీఆర్ అన్నారు. ఆ తర్వాత ఎన్టీఆర్ స్ఫూర్తిని చంద్రబాబు మరింత ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు. రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస పాలన నడుస్తోందని విమర్శించారు. [illegible] పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. అప్పులు చేయకుండా ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. వైసీపీ పాలనలో భూకబ్జాలు, ఇసుక మాఫియా పేట్రేగిపోయిందని మండిపడ్డారు. ప్రత్యేక హోదా తీసుకురాలేకపోయారు, కేంద్రం నుంచి నిధులు రాబట్టలేకపోయారని విమర్శించారు.

సిద్ధం అన్నావు జగన్... దేనికి సిద్ధం... బాబాయ్ [illegible] దేనికి సమాధానం చెప్పడానికి సిద్ధమా? నిరుద్యోగులకు, అమరావతి రైతులకు, దళితులకు సమాధానం చెప్పడానికి సిద్ధమా? దేనికి సిద్ధం నువ్వు? అని ప్రశ్నించారు. [illegible] సిద్ధమా? అని ఎద్దేవాచేశారు. సిద్ధం అంటున్నావ్... ధర్మయుద్ధానికి మేం సిద్ధం అంటూ సమరశంఖం పూరించారు. వైసీపీ అరాచక పాలనను అంతం చేసేందుకు టీడీపీ-జనసేన కూటమి సిద్ధం అని ప్రకటించారు. [illegible] పాతాళానికి తొక్కేయడానికి టీడీపీ, జనసేన శ్రేణులు ఒక్కటయ్యాయి అని వివరించారు. పవన్ కల్యాణ్ మనతో కలిశారు... మాట కలిసింది, మనసు కలిసింది, ఇక మనల్ని అడ్డుకునే వారెవరూ లేరు అని బాలయ్య ధీమా వ్యక్తం చేశారు.



## నార్కో పరీక్షకు నేను సిద్ధం.. అవినాష్ సిద్ధమా

**- బీటెక్ రవి సవాల్**



[illegible]

**నిజం దాగదు**

[illegible]

## ఎన్నికల బాండ్ల వివరాల వెల్లడికి గడువు కావాలి

**సుప్రీంకోర్టును కోరిన ఎస్‌బీఐ**

[illegible]

## అరాచకాలను ప్రశ్నిస్తే అరెస్టులు, నిలదీస్తే దాడులు

**పులివెందులలో విజయ్‌కుమార్‌రెడ్డి అరెస్ట్ దుర్మార్గం**

**- మండిపడ్డ అచ్చెన్నాయుడు**



[illegible]

## నీ మాటలు, చేతలు అబద్ధం

**- నాడు - నేడు మరో అబద్ధం**

**- జగన్‌పై ధ్వజమెత్తిన లోకేష్**

[illegible]

## టెట్, టీఆర్టీ పరీక్షల షెడ్యూల్ మార్చండి

**రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

[illegible]



నాగార్జున యూనివర్సిటీ సమీపంలో మంగళవారం నిర్వహించే జయహో బీసీ సభ ఏర్పాట్లను పార్టీ నేతలు ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, వీరా రవిచంద్రయాదవ్, తదితరులతో కలిసి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం పరిశీలించారు.



చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

సంపాదకీయం

## మేల్కొలుపు!


[illegible]

## గెలిచాక విధ్వంసం..

# ఓడేముందు విజన్!!



[illegible]



## మాటకు మాట

[illegible]





[illegible]

# కాటసాని రాంభూపాల్ రెడ్డి అవినీతిపై స్పందనలో ఫిర్యాదు

-చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన గౌరు చరితారెడ్డి



[illegible]

# జగన్‌ను జనం నమ్మడం లేదు

కడప టీడీపీ అభ్యర్థి మాధవి రెడ్డి ధ్వజం


టీడీపీలో చేరిన కడప నగర వైసీపీ కార్యకర్తలు



[illegible]

# ప్రొద్దుటూరులో ప్రవీణ్ కుమార్ రెడ్డి ప్రచారం

- టీడీపీని గెలిపించాలని ప్రజలకు వినతి



[illegible]

# ఎస్పీ మలికా గార్గ్ బదిలీ దుర్మార్గం

వైసీపీ నేతల ప్రతీకారానికి బలైపోతున్న అధికారులు : నరసింహయాదవ్



[illegible]

# దుర్గంధంలో దామినేడు

శ్రమదానంతో చెత్తాచెదారాన్ని శుభ్రం చేసిన పులివర్తి నాని

ప్రజలను ఓటర్లుగా కాకుండా మనుషులుగా చూడాలని ఎమ్మెల్యేకు హితవు





[illegible]

# పిఠాపురంలో మాజీ ఎమ్మెల్యే వర్మ ఇంటింటి ప్రచారం



[illegible]

# భూమి కొనుగోలు పథకంతో దళిత మహిళలకు మేలు

47వ సెల్ఫీ వీడియో విడుదల చేసిన కాలవ శ్రీనివాసులు



[illegible]

## జగన్ టైం అయిపోయింది

**- ఇంటికి పంపించేందుకు ప్రజలు సిద్ధం**

**- టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఇంటింటి ప్రచారం**



పాలకొల్లు (చైతన్యరథం): [illegible]

## జయహో బీసీ కార్యక్రమానికి బీసీలంతా తరలిరావాలి

**- టీడీపీ నేతలు దాసరి శ్యామ్ చంద్రశేఖర్, రామలింగేశ్వరరావు పిలుపు**



[illegible]

## ఎన్నికల సంగ్రామానికి సన్నద్ధం కావాలి

**- పూతలపట్టు నియోజకవర్గ సర్వసభ్య సమావేశంలో కలికిరి మురళీమోహన్**



పూతలపట్టు (చైతన్యరథం): [illegible]

## విద్యార్థులపై ప్రభుత్వానిది సవతి ప్రేమ

**శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.ఏ.షరీఫ్ మండిపాటు**



విజయవాడ (చైతన్యరథం): [illegible] 2019-20 [illegible] 2023-24 [illegible]

**ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలి: శ్రీధర్**

[illegible]

## చంద్రబాబుని సీఎంను చేసేందుకు ప్రజలు సంసిద్ధం

**- విజయనగరంలో అదితి విజయలక్ష్మీ గజపతిరాజు ప్రచారం**



విజయనగరం (చైతన్యరథం): [illegible]

## మంగళగిరిలో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

**స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళలకు ఉచితంగా శిక్షణ, కుట్టు మిషన్లు అందిస్తున్న నారా లోకేష్**



మంగళగిరి (చైతన్యరథం): [illegible]

### తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో చేరికలు



కురుపాం (చైతన్యరథం): [illegible]

చైతన్యరథం

# వైనాట్ 175 తర్వాత.. 175 మంది అభ్యర్థులెక్కడ జగన్?

**- వైసీపీని సూటిగా ప్రశ్నించిన మాజీమంత్రి ప్రత్తిపాటి**

చిలకలూరిపేట (చైతన్యరథం): మళ్లీ వైనాట్ 175 అంటున్న ముఖ్యమంత్రి జగన్ అసలు వైసీపీ తరపున నిలబడే 175మంది అభ్యర్థులెవరో చెప్పాలని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. మూడు నెలల క్రితమే అభ్యర్థుల ఎంపిక చేస్తే, ఇప్పటికీ సిట్టింగ్ ఎమ్మెల్యేల బదిలీలతోనే కుస్తీలు పడుతున్న జగన్ పరిస్థితి చూస్తే జాలేస్తోందన్నారు. గత ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ అంటూ ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చి ...



... ప్రత్తిపాటి పుల్లారావు. ... తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నేతలకు ఇంకా తత్వం బోధ పడినట్టు లేదు

- నాడు మా సొంతమన్న ప్రశాంత్ కిషోర్.. నేడు పరాయివాడైపోయాడా?
- అమరావతి గ్రాఫిక్స్ అయితే సచివాలయ భవనాలు ఎలా తాకట్టు పెడుతున్నారు?
- ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షుడు నూకసాని బాలాజీ



ఒంగోలు (చైతన్యరథం): వైసీపీ నేతలకు ఇంకా తత్వం బోధ పడినట్లు లేదని, వాస్తవ పరిస్థితులు అంగీకరించే పరిస్థితుల్లో వైసీపీ నేతలు లేరని ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షుడు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ నూకసాని బాలాజీ వ్యాఖ్యానించారు. 2019 ఎన్నికలకు ముందు ప్రశాంత్ కిషోర్ ...

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..

**శ్రేణులకు కురుగొండ్ల పిలుపు**



వెంకటగిరి (చైతన్యరథం): గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ...

# వివేకా హత్య కేసు అయిదేళ్లుగా ఎందుకు తేలడం లేదు?



- సొంత చెల్లెలికే సమాధానం చెప్పని జగన్ రెడ్డి
- ప్రశ్నించిన మాజీమంత్రి దేవినేని ఉమా

మైలవరం (చైతన్యరథం): ఒక్కఛాన్స్ అంటూ ముద్దులు పెట్టిన జగన్మోహన్‌రెడ్డి... ఇప్పుడు పిడిగుద్దులు గుద్దుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. ... వివేకా హత్య కేసు అయిదేళ్లుగా ఎందుకు తేలడం లేదు? ...

# వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

**ప్రజలకు కేశినేని శివనాథ్ పిలుపు**

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ గాలి బలంగా వీస్తోందని, రాష్ట్రంలోని పరిస్థితులను అర్థం చేసుకుని... ...



... ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు అండగా నిలిచిన శ్రీరామ్ తాతయ్య

**యువతకు ఉచితంగా వృత్తి నైపుణ్య శిక్షణ అందజేత**

జగ్గయ్యపేట (చైతన్యరథం): నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య అండగా నిలుస్తున్నారు. ...



... అన్నారు.

# సన్‌రైజర్స్ కెప్టెన్‌గా కమిన్స్



మరికొద్ది రోజుల్లో ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ కొత్త కెప్టెన్‌ను నియమించింది. ఎయిడెన్ మార్క్రమ్ స్థానంలో ప్యాట్ కమిన్స్ సారథి బాధ్యతలు అందుకున్నాడు. ఇక హైదరాబాద్ జట్టును కమిన్స్ నడిపించనున్నాడు. ఈ విషయాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ ట్విటర్ వేదికగా సోమవారం ప్రకటించింది. ఆరెంజ్ ఆర్మీ కొత్త నాయకుడు ప్యాట్ కమిన్స్' అని ట్విటర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పోస్ట్ చేసింది.

గతేడాది దుబాయ్ వేదికగా జరిగిన ఐపీఎల్ వేలంలో కమిన్స్ కోసం సన్‌రైజర్స్ రూ. 20.50 కోట్లు కుమ్మరించిన విషయం తెలిసిందే. ఈ ఆస్ట్రేలియా కెప్టెన్ కోసం త్రిముఖ వ్యూహంతో భారీ ధర వెచ్చించింది. బౌలింగ్, బ్యాటింగ్‌తో పాటు కెప్టెన్‌గా ఉపయోగించుకోవచ్చని కమిన్స్‌ను సొంతం చేసుకుంది. హైదరాబాద్ ఫ్రాంచైజీకి నాయకత్వం వహించిన ఆస్ట్రేలియా మూడో ఆటగాడిగా కమిన్స్ రికార్డులకెక్కనున్నాడు. అంతకుముందు ఆస్ట్రేలియా ఆటగాళ్లు ఆడమ్ గిల్‌క్రిస్ట్, డేవిడ్ వార్నర్ మన తెలుగు జట్టును నడిపించిన విషయం తెలిసిందే. డెక్కన్ ఛార్జర్స్‌గా ఉన్నప్పుడు గిల్‌క్రిస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు నిర్వర్తించాడు. వార్నర్, గిల్‌క్రిస్ట్ ఇద్దరూ జట్టును ఛాంపియన్‌గా నిలిపారు. మరోవైపు గత సీజన్‌లో సన్‌రైజర్స్‌ను నడిపించిన దక్షిణాఫ్రికా ఆటగాడు ఎయిడెన్ మార్క్రమ్ తన మార్క్‌ను చూపలేకపోయాడు. 13మ్యాచ్‌ల్లో నాలుగింట్లో మాత్రమే విజయాలు అందుకున్నాడు. పాయింట్ల పట్టికలో జట్టును అట్టడుగున నిలిపాడు. కానీ దక్షిణాఫ్రికా టీ20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఫ్రాంచైజీ తరఫున ఈస్టర్న్ కేప్‌ను మార్క్రమ్ గొప్పగా నడిపిస్తున్నాడు. గత రెండు సీజన్లను జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు. కానీ ఐపీఎల్‌లో మాత్రం సత్తాచాటలేకపోతున్నాడు.

**సన్‌రైజర్స్ హైదరాబాద్:** ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), ఎయిడెన్ మార్క్రమ్, అబ్దుల్ సమద్, రాహుల్ త్రిపాఠి, గ్లెన్ ఫిలిప్స్, హెన్రిచ్ క్లాసెన్, మయాంక్ అగర్వాల్, అన్మోల్‌ప్రీత్ సింగ్, ఉపేంద్ర యాదవ్, నితీష్ రెడ్డి, షాబాజ్ అహ్మద్ (ట్రేడ్), అభిషేక్ శర్మ, మార్కో జేన్సన్, వాషింగ్టన్ సుందర్, సాన్‌విర్‌సింగ్ , భువనేశ్వర్ కుమార్, మయాంక్ మార్కండే, ఉమ్రాన్ మాలిక్, నటరాజన్, ఫజహక్ ఫరూఖీ, ట్రావిస్ హెడ్, వనిందు హసరంగ, జయదేవ్ ఉనద్కత్, ఆకాశ్ మహరాజ్ సింగ్, జాతవేద్ సుబ్రమణ్యన్.

## రంజీ ట్రోఫీలో..

# 47వ సారి ఫైనల్ చేరిన ముంబై!







ప్రతిష్టాత్మక దేశవాళి క్రికెట్ టోర్నీ రంజీ ట్రోఫీలో ఈ ఏడాది అసాధారణ ప్రదర్శన కనబర్చిన ముంబై జట్టు ఫైనల్ చేరింది. తమిళనాడుతో జరిగిన సెమీఫైనల్లో సమష్టిగా రాణించిన ముంబై ఇన్నింగ్స్ 70 పరుగులు తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో 47వ సారి రంజీ ట్రోఫీ టైటిల్ ఫైట్‌కు ముంబై సిద్ధమైంది.

శార్దూల్ ఠాకూర్(105 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్సలతో 109, 2/48, 2/16)సంచలన ప్రదర్శనతో ముంబై విజయంలో కీలక పాత్ర పోషించాడు. బ్యాటింగ్‌లో ఫైటింగ్ సెంచరీ బాదిన శార్దూల్.. బౌలింగ్‌లో కీలక వికెట్లు పడగొట్టాడు.

232 పరుగుల భారీ లోటుతో మూడో రోజు ఆటను ప్రారంభించిన తమిళనాడు రెండో ఇన్నింగ్స్‌లో 162 పరుగులకే ఆలౌటై ఘోర పరాజయాన్ని చవిచూసింది. బాబా ఇంద్రజీత్(105 బంతుల్లో 9 ఫోర్లతో 70) మినహా అంతా విఫలమయ్యారు. వాష్టింగ్టన్ సుందర్(4), సాయి సుదర్శన్(5), విజయ్ శంకర్(24) తీవ్రంగా నిరాశపరిచారు. ముంబై బౌలర్లలో షామ్స్ ములాని(4/53) నాలుగు వికెట్లు తీయగా.. శార్దూల్ ఠాకూర్, మోహిత్ అవస్థి, తనూష్ కోటియన్ రెండేసి వికెట్లు పడగొట్టారు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన తమిళనాడు 146 పరుగులకే కుప్పకూలింది. వాషింగ్టన్ సుందర్(138 బంతుల్లో 5 ఫోర్లతో 43), విజయ్ శంకర్(109 బంతుల్లో 8 ఫోర్లతో 44) రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. ముంబై బౌలర్లలో తుషార్ దేశ్‌పాండే(3/24) మూడు వికెట్లు తీయగా.. ముషీర్ ఖాన్, తనూష్ కొటియాన్, శార్దూల్ ఠాకూర్ రెండేసి వికెట్లు పడగొట్టారు. మోమిత్ అవస్తీ ఓ వికెట్ తీసాడు.

ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 378 పరుగుల భారీ స్కోర్ చేసింది. 106 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ జట్టును సంచలన బ్యాటింగ్‌తో శార్దూల్ ఆదుకున్నాడు. 89 బంతుల్లో శతకం పూర్తి చేసుకున్న శార్దూల్ ఠాకూర్.. 91 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద వరుసగా 4, 6 బాది సెంచరీ సాధించాడు.

8వ స్థానంలో బ్యాటింగ్ వచ్చిన శార్దూల్ ఠాకూర్.. ధనాధన్ బ్యాటింగ్‌తో 8వ వికెట్‌కు హార్దిక్ తామోర్‌తో కలిసి 105 పరుగులు జోడించాడు. తనుష్ కొటియాన్(38 బ్యాటింగ్) కలిసి 9వ వికెట్‌కు 79 పరుగుల భాగస్వామ్యాన్ని అందించాడు. శార్దూల్ ఔటైనా.. తుషార్ దేశ్‌పాండేతో కలిసి తనుష్ కొటియాన్(126 బంతుల్లో 12 ఫోర్లతో 89 నాటౌట్) చివరి వికెట్‌కు 88 పరుగులు జోడించాడు.

ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభానికి ముందు శార్దూల్ ఠాకూర్ సంచలన ప్రదర్శన కనబర్చడంతో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానులు తెగ సంతోషపడుతున్నారు. ఐపీఎల్ 2024 మినీ వేలంలో శార్దూల్ ఠాకూర్‌ను చెన్నై కొనుగోలు చేసిన విషయం తెలిసిందే.



# సమంతకు అదిరిపోయే ఆఫర్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. టాలీవుడ్ లో ఉన్న స్టార్ హీరోయిన్స్‌లో సమంత కూడా ఒకరు. ఫ్యామిలీ మ్యాన్ అనే వెబ్ సిరీస్ చేసి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. ఈ సిరీస్ ద్వారా హిందీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఇక సినిమాలతో దూసుకుపోతోంది అన్న సమయంలో ఆరోగ్య సమస్యల కారణంగా కొద్ది నెలల పాటు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. చాలా రోజులు బ్రేక్ తీసుకున్న తర్వాత మళ్లీ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇచ్చి చక చకా సినిమాలు తీసి ప్రేక్షకులను అలరించింది.

కాగా అభిమానులు కూడా సమంత రీ ఎంట్రీ కోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. సినిమాలకు ఏడాది పాటు సినిమాలకు గ్యాప్ తీసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఓ స్టార్ హీరోతో జోడీగా నటించే ఛాన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయతో కలిసి నటించేందుకు మేకర్స్ ఆమెను సంప్రదించినట్లు టాక్. ప్రస్తుతం దళపతి విజయ్ వెంకట్ ప్రభు దర్శకత్వంలో 'గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' మూవీ చేస్తున్నాడు. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇది విజయ్ కెరీర్‌లో 68వ సినిమాగా తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ మూవీ తర్వాత విజయ్ తన కెరీర్‌లో 69వ సినిమా చేయనున్నాడు. ఈ సినిమాలో హీరోయిన్‌గా సమంతను నిర్మాతలు ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.

ఈ సినిమా తర్వాత దళపతి విజయ్ సినిమాలకు గుడ్ బై చెప్తారని టాక్ వినిపిస్తుంది. ఈ విషయంపై క్లారిటీ రాలేదు కానీ విజయ్ మరి కొన్ని సినిమాలు కూడా కమిట్ అయ్యాడని తెలుస్తోంది. కాగా సమంత ఏడాది పాటు గ్యాప్ ఇచ్చినప్పటికీ ఒక స్టార్ హీరో సినిమాలో అవకాశాన్ని సంపాదించడంతో ఈమె క్రేజ్ మామూలుగా లేదుగా అంటూ కామెంట్ చేస్తున్నారు అభిమానులు.

# పుష్ప 2లో.. సంజయ్ దత్



సుకుమార్-అల్లు అర్జున్ కాంబోలో క్రేజీ ప్యాన్ ఇండియా ఫిలిం పుష్పకి సీక్వెల్ గా తెరకెక్కుతున్న పుష్ప 2 షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో శరవేగంగా జరుగుతోంది. తాజాగా బాలీవుడ్ నటుడు, ప్యాన్ ఇండియా యాక్టర్ సంజయ్ దత్ పుష్ప 2లో భాగం కాబోతున్నాడనే వార్త వినిపిస్తోంది. సంజయ్ దత్ కోసం పుష్ప2 లో ఓ కీలక పాత్రను ప్లాన్ చేశారని.. ఈ చిత్రంలో సంజయ్ దత్ డాన్‌గా కనిపిస్తాడంటూ సోషల్ మీడియా సమాచారం. ఇంతకుముందు కూడా చాలా స్టార్స్ పేర్లు ప్రచారంలోకి వచ్చినా.. వాటిపై చిత్ర బృందం ఎక్కడా క్లారిటీ ఇవ్వలేదు. అందుకే సంజయ్ దత్ కేరెక్టర్‌పై స్పష్టత రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రంలో జగపతి బాబు కీ రోల్ పోషిస్తున్న విషయం తెలిసిందే.

# మంచు విష్ణు కోసం రంగంలోకి దిగిన ప్రభుదేవా!





మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రూపొందుతోన్న 'కన్నప్ప' చిత్రం తరచూ వార్తల్లో నిలుస్తోంది. మంచు మోహన్ బాబు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమా కోసం ఎందరో ప్రముఖ నటీనటులను, టెక్నీషియన్ల ను రంగం లోకి దింపుతున్నారు. తాజాగా ఈ సినిమా కోసం స్టార్ కొరియోగ్రాఫర్ ప్రభుదేవా రంగంలోకి దిగడం విశేషం. 'కన్నప్ప' షూటింగ్ న్యూజి ల్యాండ్‌లో జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇటీవలే సెకండ్ షెడ్యూల్ ప్రారంభమైంది. తాజాగా కన్నప్ప కోసం ప్రభుదేవా న్యూజిల్యాండ్ లో ల్యాండ్ అయ్యాడు. ఈ షెడ్యూల్ లో అయన కొరియోగ్రఫీలో పాటలు చిత్రీకరిస్తున్నారు. ఈ పాటలు సినిమాకే హైలైట్ గా నిలవనున్నాయని అంటున్నారు. శివ భక్తుడైన కన్నప్ప కథ ఆధారంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. షెల్డన్ చౌ సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తుండగా.. స్టీఫెన్ దేవస్సీ, మణి శర్మ సంగీతం అందిస్తున్నారు.

# దేశమంతా నా కుటుంబమే

లాలూ వ్యాఖ్యలకు మోదీ కౌంటర్



'ప్రధానికి కుటుంబం లేదు' అంటూ ఆర్జేడీ అధినేత, బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలకు ప్రధాని మోదీ దీటుగా బదులిచ్చారు. ఈ దేశమంతా తన కుటుంబమేనని, తన జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. ఆదిలాబాద్‌లోని బహిరంగసభలో మాట్లాడుతూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. బిహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ చేపట్టిన 'జన విశ్వాస యాత్ర'లో ఆయన తండ్రి లాలూ మాట్లాడుతూ ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. "ప్రధానికి కుటుంబం లేదు. అందుకే వారసత్వ, కుటుంబ రాజకీయాలపై విమర్శలు చేస్తున్నారు" అని అన్నారు. దీనికి మోదీ గట్టిగా కౌంటర్ ఇచ్చారు. "140 కోట్ల మంది భారతీయులు నా కుటుంబమే. కోట్లాది మంది తల్లులు, కుమార్తెలు, సోదరీ మణులు... వీరంతా నా కుటుంబసభ్యులే. దేశంలోని ప్రతి పేద వ్యక్తీ నా కుటుంబమే. ఎవరూ లేని వారికి మోదీ ఉన్నారు. మోదీకి వారంతా ఉన్నారు. 'మేరా భారత్ - మేరా పరివార్' అనే భావనతోనే నేను జీవిస్తున్నా. మీ కోసం 'పోరాడుతున్నా. నా జీవితం తెరిచిన పుస్తకం. నేనేంటో దేశ ప్రజలందరికీ తెలుసు. ప్రతి క్షణం మీకు సేవ చేసేందుకే ఇంటి నుంచి బయటకు వచ్చా. మీ కలలే నా ఆశయాలు. వాటిని నెరవేర్చడం కోసం నిరంతరం కష్టపడుతా" అని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. "అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపు రాజకీయాల్లో మునిగిపోయిన విపక్ష కూటమి నేతలు ఇప్పుడు ఆందోళనకు గురవుతున్నారు. అందుకే 2024 ఎన్నికలకు వారి నిజమైన మేనిఫెస్టోను బయటపెడుతున్నారు. వారి కుటుంబ రాజకీయాలపై నేను ప్రశ్నించినందుకే... మోదీకి కుటుంబం లేదంటూ కొత్త విమర్శలు మొదలుపెట్టారు" అని తిప్పికొట్టారు.

## మేమంతా మోదీ కుటుంబమే: బీజేపీ నేతలు




భాజపా నేతల ఎక్స్(ట్విటర్) ఖాతాల్లో ఇప్పుడు "మోదీ కా పరివార్ అనే పదం ప్రత్యేకంగా కనిపిస్తోంది. ఆర్జేడీ అధినేత, బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణమయ్యాయి. ప్రధానికి కుటుంబం లేదంటూ లాలూ చేసిన వ్యాఖ్యలకు భాజపా నేతలు ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ వంటి అగ్రనేతలతో సహా పలువురు తమ ఖాతాల్లో "మోదీ కా పరివార్" అనే పదాన్ని జోడించారు. తామంతా మోదీ కుటుంబమే అంటూ ఆయనకు అండగా నిలిచారు. 2019 ఎన్నికల ముందు కూడా ఈతరహాలో భాజపా నేతలు స్పందించారు. అప్పట్లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ...'కాపలాదారు ఓ దొంగ అంటూ ప్రధాని మోదీని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దానికి కౌంటర్‌గా కమలం పార్టీ నేతలంతా 'మై భీ చౌకీదార్(మేం కూడా కాపలాదారులం) అంటూ తమ సోషల్ మీడియా బయోల్లో మార్పులు చేశారు.

# టీఎంసీకి సీనియర్ నేత తపస్ రాయ్ రాజీనామా



కోల్‌కతా: పార్లమెంట్ ఎన్నికలకు ముందు తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. సీనియర్ నేత, ఎమ్మెల్యే తపస్ రాయ్ ఆ పార్టీకి సోమవారం రాజీనామా చేశారు. పౌరసంఘాల నియామకాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు తపస్ రాయ్ సహా ముగ్గురు పార్టీ నేతల ఇళ్లపై దాడులు జరిపిన మరుసటి రోజే ఆయన రాజీనామా చేయడం గమనార్హం. రాజీనామా అనంతరం తన నివాసంలో ఈడీ దాడులపై తపస్ రాయ్ మీడియాతో మాట్లాడారు. దాడులు జరిపినప్పుడు పార్టీ నాయకత్వం తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం మమత సైతం తనకు మద్దతుగా మాట్లాడలేదని.. ఇతర పార్టీ నేతలకు మాత్రం సీఎం అండగా నిలబడిందని వాపోయారు. అయితే తపస్ రాయ్ బీజేపీలో చేరుతారంటూ జరుగుతున్న ప్రచారంపై మీడియా ఆయన్ని ప్రశ్నించింది. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీజేపీలో చేరుతున్నారా..? అని మీడియా ప్రశ్నించగా.. 'దీని గురించి నేనేమీ చెప్పదల్చుకోలేదు' అంటూ సమాధానమిచ్చారు. 1990లో టీఎంసీ ప్రారంభించినప్పటి నుంచి తపస్ రాయ్.. మమతా బెనర్జీకి సన్నిహితుడ గానే ఉన్నారు. టీఎంసీ తరఫున మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. రాయ్‌కి కొంతకాలం క్రితం మమతా బెనర్జీ తన కేబినెట్‌లో మంత్రి పదవి ఇచ్చారు. అయితే, కొద్ది రోజుల తర్వాత ఆయన్ని మంత్రి పదవి నుంచి తప్పించారు. ఆ తర్వాత తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర కోల్ కతా జిల్లా అధ్యక్షుడిగా కూడా తపస్ రాయ్‌ను తొలగించారు. ఈ క్రమం లోనే రాయ్ తీవ్ర అసంతృప్తికి లోనైనట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి.

## ఇస్రో చీఫ్ సోమనాథ్‌కు క్యాన్సర్



బెంగళూరు: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ - ఇస్రో చీఫ్ సోమనాథ్ క్యాన్సర్ బారిన పడ్డారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ విష యాన్ని ఆయనే స్వయంగా వెల్లడిం చారు. ఆదిత్య-ఎల్ 1 లాంచ్ రోజున తనకు క్యాన్సర్ వ్యాధి నిర్ధా రణ అయినట్లు ఇస్రో చీఫ్ తెలి పారు. తార్మాక్ మీడియా హౌస్‌కి ఇచ్చిన మలయాళ ఇంటర్వ్యూలో ఇస్రో చీఫ్ సోమనాథ్ మాట్లాడుతూ.. చంద్రయాన్-3 మిషన్ ప్రయోగ సమయంలో కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తాయని సోమనాథ్ తెలిపారు. అయితే, ఆ సమయంలో క్యాన్సర్ ఉందనే విషయం తనకు స్పష్టంగా తెలియదని, దాని గురించి స్పష్టమైన అవగాహన కూడా లేదని చెప్పుకొచ్చారు. ఆదిత్య ఎల్-1 మిషన్ ప్రయోగించిన రోజు ఉదయం వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు చెప్పారు. అప్పుడే క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని వివరించారు. ఈ విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, సహోద్యోగులు షాక్‌కు గురైనట్లు సోమనాథ్ చెప్పుకొచ్చారు. ఆపరేషన్ చేయించుకో వాలని వైద్యులు సూచించినట్లు చెప్పారు. శస్త్రచికిత్సతోపాటు కీమోథెరపీ కూడా చేయించుకున్నట్లు తెలిపారు. ఈ వ్యాధి బయటపడిన తర్వాత తొలుత కాస్త కంగారు పడినట్లు చెప్పారు. అయితే క్యాన్సర్‌కు చికిత్స ఉందన్న విషయంపై ఇప్పుడు పూర్తి అవగాహన వచ్చిందన్నారు. ప్రస్తుతం క్యాన్సర్ నుంచి పూర్తిగా కోలుకున్నట్లు వెల్లడించారు.

# ఉదయనిధిపై సుప్రీంకోర్టు ఆగ్రహం

### సనాతన ధర్మంపై వ్యాఖ్యలను తప్పుపట్టిన ధర్మాసనం



న్యూఢిల్లీ: సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్‌పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం ఇవాళ ఉదయనిధి పిటీషన్‌ను విచారించింది. వివాదాస్పద వ్యాఖ్య లు చేసి మళ్లీ కోర్టును ఎలా ఆశ్రయిస్తున్నా రని సుప్రీం బెంచ్ తీవ్రంగా ప్రశ్నించింది.మీరు మాట్లాడే మాటల పర్యవసానాలు ఎలా ఉంటా యో మీకు తెలిసి ఉండాలని కోర్టు తెలిపింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) ప్రకారం మీరు మీకు హక్కును దుర్వినియోగం చేశారని, ఆర్టికల్ 25 ప్రకారం కూడా దుర్వినియో గం చేశారని, కానీ ఇప్పుడు ఆర్టికల్ 32 ప్రకారం మీరు సుప్రీంలో పిల్ దాఖలు చేశారని, మీరు మాట్లా డిన మాటల పర్యవసానాలు ఎలా ఉంటా యో మీకు తెలుసా, మీరేమీ సాధారణ వ్యక్తి కాదు అని, మీరు మంత్రి అని, మాటల పర్యవసానాలు తెలిసి ఉండాలని సుప్రీం బెంచ్ తెలిపింది.

ఈ కేసును మార్చి 15వ తేదీకి వాయిదా వేశారు. గత ఏడాది సెప్టెంబర్‌లో సనాతనం ధర్మంపై ఉదయనిధి స్టాలిన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. సామాజిక న్యాయం, సమానత్వానికి సనాతన ధర్మం వ్యతిరేకం అన్నారు. దాన్ని నిర్మూలించాలన్నారు. సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియాతో పోల్చారు. ఆ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు సీరియస్ అయ్యారు.

# చట్టసభల్లో లంచం కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు మినహాయింపు లేదు

### సుప్రీంకోర్టు సంచలన తీర్పు



ఢిల్లీ: పార్లమెంటు, శాసనసభల్లో ఎవరైనా సభ్యులు అవినీతికి పాల్పడితే వారిని విచారించే విషయంపై భారత సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. లంచం కేసుల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు ఎలాంటి మినహాయింపు లేదని తేల్చి చెప్పింది. చట్టసభల్లో ప్రశ్నలు అడిగేందుకు, ప్రసంగించేందుకు, ఓట్లు వేసేందుకు లంచం తీసుకుంటే రక్షణ కల్పించలేమని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు వెలువరించింది. ఈ మేరకు 1998 నాటి తీర్పును న్యాయస్థానం కొట్టేసింది. జార్ఖండ్ ముక్తి మోర్చా అవినీతి కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. 2012లో రాజ్యసభ ఎన్నికల్లో ఆ పార్టీ శాసనసభ్యురాలు సీతా సోరెన్ ఒక పార్టీ అభ్యర్థికి ఓటు వేయడానికి లంచం పుచ్చుకుని మరొకరికి ఓటు వేశారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆమె తొలుత జార్ఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తిరస్కరించడంతో సీతా సోరెన్ సుప్రీంకు వెళ్లారు. దీనిపై 2012లో అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు చట్టసభల్లో అవినీతికి పాల్పడినప్పుడు వారిపై చర్యలు తీసుకోవచ్చా? లేదా వారికి రక్షణ ఉంటుందా? అనే అంశం ఎంతో ప్రాముఖ్యమైనదని తెలిపింది. దాన్ని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేసింది. అనంతరం ఈ కేసును చీఫ్ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారించింది. సభలో చేసే ప్రసంగాలు, అక్కడ వేసే ఓట్లపై ఎంపీలకు రాజ్యాంగపరమైన రక్షణ ఉంటుందని పీవీ నరసింహారావు వర్సెస్ సీబీఐ కేసులో 1998లో ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపింది. ఇందుకోసం ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనాన్ని ఏర్పాటు చేసింది. తాజాగా విస్తృత ధర్మాసనం విచారణ జరిపి సోమవారం కీలక తీర్పు వెలువరించింది. అవినీతికి పార్లమెంటరీ అధికారాల ద్వారా రక్షణ ఉండదని కోర్టు ఈ సందర్భంగా వెల్లడించింది. 1998లో ఇచ్చిన తీర్పు రాజ్యాంగంలోని 105, 194 అధికరణలకు విరుద్ధంగా ఉందని పేర్కొంది. లంచం తీసుకోవడం అనే ఆరోపణలు ప్రజాజీవితంలో విశ్వసనీయతను దెబ్బతీస్తాయని తెలిపింది.

### అప్పటి కేసు నేపథ్యమేమంటే...

1993లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ప్రభుత్వం అవిశ్వాసాన్ని ఎదుర్కొంది. ఆ సమయంలో జేఎంఎం ఎంపీగా ఉన్న శిబు సోరెన్ సహా ఇదే పార్టీకి చెందిన మరో నలుగురు ఎంపీలు లంచాలు తీసుకుని అవిశ్వాస తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేసినట్లు ఆరోపణలు వచ్చాయి. వీరి మద్దతుతో మైనార్టీలో ఉన్నప్పటికీ పీవీ ప్రభుత్వం గట్టెక్కింది. ఆ తర్వాత సోరెన్ సహా ఐదుగురు ఎంపీలపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ కేసు సుప్రీంకోర్టుకు వెళ్లగా... సోరెన్ బృందానికి ఊరట లభించింది. ప్రజాప్రతినిధులకు లంచం కేసుల విచారణ నుంచి మినహాయింపునిస్తూ 1998లో అప్పటి ధర్మాసనం తీర్పు వెలువరించింది.

# హైతీలో అత్యవసర పరిస్థితి



హైతీ: కరేబియన్ దేశమైన హైతీలో 12 గంటలపాటు అత్యవసర పరిస్థితిని విధించారు. రాత్రి మేళ్లో కర్ఫ్యూ అమలుచేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. పోర్ట్ ఔ ప్రిన్స్ జైలు నుంచి నిన్న వేల సంఖ్యలో కరుడుగట్టిన నేరగాళ్లు పారిపోయారు. ఇప్పటివరకు అక్కడ జరిగిన ఘర్షణల్లో 12 మంది మృతి చెందగా... 4000 మంది ఖైదీలు ఉడాయించారు. వీరిని గుర్తించి అదుపులోకి తీసుకోవడానికే ఈ చర్యలు చేపట్టారు. 2021లో దేశాధ్యక్షుడు జువెనల్ మోయిసె హంతకులు కూడా ఇదే జైలులో ఉన్నారు. వారు తప్పించుకొన్నారా లేదా అనే విషయంపై స్పష్టత లేదు. ప్రధాని హెన్రీ రాజీనామా చేయాల్సిందేనని అక్కడి సాయుధ ముఠాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక గ్రూపులను సమన్వయం చేసుకొంటూ బార్బెక్యూ అనే నేరగాడు ఈ దాడులు చేపట్టాడు. ప్రస్తుతం ఆ గ్రూపులు రాజధానిని 80శాతం తమ అధీనంలోకి తీసుకొన్నాయి. ఈ దేశంలో 2020 నుంచి జరుగుతున్న గ్యాంగ్‌వార్‌లలో వేల మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. గత రెండు వారాల్లో చాలా ప్రభుత్వ కార్యాలయాలను లక్ష్యంగా చేసుకొని గ్యాంగులు దాడులు చేశాయి. దేశ సెంట్రల్ బ్యాంక్ కూడా వారి లక్ష్యాల్లో ఉంది. 2021లో మోయిసె హత్య తర్వాత హెన్రీ బాధ్యతలు చేపట్టారు. నాటినుంచి పార్లమెంట్, అధ్యక్ష ఎన్నికలను తరచూ వాయిదాలు వేస్తున్నారు. ఈ దేశంలో దాదాపు 10 ఏళ్ల నుంచి ఎన్నికలు జరగడం లేదు. 11 కోట్ల మంది జనభా ఉన్న హైతీలోని జాతీయ పోలీస్ దళంలో 3000 మంది సిబ్బంది ఉన్నారు. దీంతో సాయుధ గ్యాంగ్‌లను అదుపుచేయడం తలకు మించిన భారంగా మారింది. ప్రస్తుతం రాజధానిపై వీరి పట్టు కొనసాగుతోంది.

# రెండు వారాల నుంచి సమ్మెలో జూనియర్ డాక్టర్లు

## చర్యలకు సిద్ధమైన ద.కొరియా ప్రభుత్వం



సియోల్: రెండు వారాల నుంచి సమ్మె చేస్తున్న దాదాపు 9000 మందికి పైగా జూనియర్ వైద్యులపై చర్యలు తీసుకొనేందుకు దక్షిణ కొరియా రంగం సిద్ధం చేస్తోంది. వీరి ఆందోళన కారణంగా వేలాది ఆపరేషన్లు నిలిచిపోయాయి. సమ్మెను ఆపి తక్షణమే విధుల్లో చేరాలని... లేకపోతే చర్యలు తప్పవని ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. సోమవారం ఆ దేశ ఆరోగ్యశాఖ మంత్రి చో క్యోహాంగ్ మాట్లాడుతూ ప్రభుత్వ సిబ్బంది ఆస్పత్రులకు వెళ్లి తనిఖీలు చేస్తారన్నారు. విధుల్లో ఎవరైనా చేరకపోతే మరో ఆలోచన లేకుండా చర్యలు తీసుకొంటారని చెప్పారు. వారి కెరీర్‌లు కూడా చిక్కుల్లో పడతాయని పేర్కొన్నారు. దేశంలోని మొత్తం 1.4 లక్షల మంది వైద్యుల్లో ఒక సంఘం వారు ఈ సమ్మెలో పాల్గొన్నారు. ప్రధాన వైద్యశాలల్లోని డాక్టర్ల సంఖ్యలో వీరు 40శాతం వరకు ఉంటారు. ఆదివారం కూడా కొరియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేల మంది వైద్యులు రాజధాని సియోల్‌లో ర్యాలీ చేశారు. ఈ సంఘం దేశంలోని ప్రైవేటు వైద్యులకు ప్రాతినిధ్యం వహిస్తుంది. కొరియాలో దీర్ఘకాలంగా ఉన్న డాక్టర్ల కొరతను తీర్చేందుకు మరింతమందికి వైద్య విద్యలో అవకాశం కల్పించాలని ప్రభుత్వం ఫిబ్రవరిలో నిర్ణయించింది. మెడికల్ స్కూల్స్‌లో సీట్లను గణనీయంగా పెంచింది. దీనిని జూనియర్, రెసిడెంట్ డాక్టర్లు సహా ఇతర సిబ్బంది వ్యతిరేకించారు. వేల మంది జూనియర్ డాక్టర్లు విధులను బహిష్కరించారు. తొలుత పని ప్రదేశాల్లోని పరిస్థితులను మెరుగుపర్చాలని వారు కోరుతున్నారు. దీనిపై వీధుల్లో ఆందోళన మొదలుపెట్టారు. అవసరమైతే ఉద్యోగాలను వదిలేస్తామని హెచ్చరించారు. వీరికి సీనియర్లు, ప్రజల నుంచి మద్దతు లభిస్తోంది. కానీ, ప్రభుత్వం మాత్రం దిగి రాలేదు.

# నిక్కీ హేలీకి తొలి విజయం

## వాషింగ్టన్ డీసీలో ట్రంప్‌పై గెలుపు



వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల అభ్యర్థిత్వం కోసం జరుగుతున్న ప్రైమరీల్లో వరుస విజయాలతో దూసుకెళ్తున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు బ్రేక్ పడింది. ఆదివారం జరిగిన వాషింగ్టన్ డీసీ ప్రైమరీ ఎన్నికల్లో ట్రంప్‌పై నిక్కీ హేలీ ఘన విజయం సాధించారు. దీంతో రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీ పడుతున్న హేలీకి ఈ ఎన్నికల్లో తొలి విజయం దక్కినట్టైంది. వాషింగ్టన్ డీసీలో ఉన్న 22 వేల ఓట్లలో నిక్కీ హేలీకి 63 శాతం ఓట్లు పోలయ్యాయి. ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు 33.2 శాతం ఓట్లు వచ్చాయి. ఇక ఇక్కడ 2020లో జరిగిన ప్రైమరీ ఎన్నికల్లో ప్రస్తుత అధ్యక్షుడు, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి జో బైడెన్‌కు 92 శాతం ఓట్లు సాధించారు. మరోవైపు ట్రంప్ ప్రైమరీల్లో విజయ పరంపర కొనసాగిస్తున్నారు. శనివారం ఇడాహో, మిస్సోరీ, మిషిగన్‌లో జరిగిన ప్రైమరీలో నిక్కీ హేలీపై ఘన విజయం సాధించారు. దీంతో ఆయనకు మద్దతు పలికే డెలిగేట్ల సంఖ్య 244కు చేరింది. ఆయన ప్రత్యర్థి నిక్కీ హేలీకి 24మంది డెలిగేట్లు మాత్రమే మద్దతిస్తున్నారు. రిపబ్లికన్ పార్టీ తరఫున దేశాధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం రావాలంటే, కనీసం 1,215 మంది డెలిగేట్ల మద్దతు అవసరం. వచ్చే మంగళవారం 16 రాష్ట్రాల్లో ఓటింగ్ జరుగుతుంది.

# మెక్సికో సిటీకి నీటి కొరత..!

మెక్సికో సిటీ: ప్రపంచంలోనే అతిపెద్ద మహానగరాల్లో మెక్సికో సిటీ ఒకటి. దాదాపు 22 మిలియన్ల జనాభా ఉన్న ఈ నగరం నీటి కొరత ఎదుర్కొంటోంది. మరికొన్ని నెలల్లో నగరంలో పూర్తిగా నీటి సంక్షోభం తలెత్తే అవకాశం ఉన్నట్లు పలు అధ్యయనాలు వెల్లడించాయి. పెరుగుతున్న జనాభా, పట్టణ క్రమరహిత విస్తరణ, వర్షాలు కురవకపోవడం వంటి కారణాలు నీటి సంక్షోభానికి దారి తీస్తున్నాయని తెలిపాయి. మెక్సికోవాసులకు జలాశయాల నుంచి 80 శాతం నీరు అందుతోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, కరవు వల్ల జలాశయాల వినియోగంపై పరిమితులు విధించడం... నీటి డిమాండ్‌కు కారణమయ్యాయి. మెక్సికో నగర పొరుగు ప్రాంతాలు సైతం నీటి కొరత సమస్యను ఎదుర్కొంటున్నాయని.. వర్షాలు కురిసేందుకు ఇంకా సమయం ఉండడంతో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉన్నట్లు నేషనల్ అటానమస్ యూనివర్సిటీ ఆఫ్ మెక్సికో శాస్త్రవేత్త క్రిస్టియన్ డొమింగ్యూజ్ సర్మింటో వెల్లడించారు. ఇదీ మెక్సికోలో ఈతరహా సమస్యలు పూర్వం నుంచే ఉన్నాయి. ఎత్తైన ప్రాంతంలో పూడుకుపోయిన సరస్సుపై నగరాన్ని నిర్మించడమే ఈ సమస్యలకు మూల కారణం. సముద్ర మట్టం నుంచి సుమారు 1800 అడుగులకు పైగా ఎత్తులో ఈ నగరముంది. బంకమట్టి సమృద్ధిగా ఉన్న నేల కావడంతో వర్షాలు కురిసినప్పుడు ఈ ప్రదేశం కుంగుబాటుకు లోనవుతోంది. వాతావరణ మార్పులు, భూకంపాలను మెక్సికో ఎదుర్కొంటోంది. కాలక్రమేణా ఈ సమస్యలు మరింత తీవ్రతరం అవుతున్నాయి. ప్రస్తుతం నగరం 90 శాతం కరవు పరిస్థితులను ఎదుర్కొంటోందని గత నెల ఓ నివేదిక వెల్లడించింది. వాతావరణ మార్పులు మెక్సికో సిటీని సంకటంలో పడేస్తున్నాయి.

# వాహనాలపై పడ్డ భారీ బండరాళ్లు.. వీడియో వైరల్



పెరూ: దక్షిణ అమెరికా దేశమైన పెరూలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. పెరువియన్ పర్వతప్రాంతంలో రహదారిపై వెళ్తున్న వాహనాలపై భారీ బండరాళ్లు పడ్డాయి. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. సీఎన్ఎన్ నివేదిక ప్రకారం.. హుయాన్‌కోర్‌లోని శాన్ మాటియో జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. శనివారం పర్వతప్రాంతంలో రహదారిపై సరకు రవాణా ట్రక్కులు వెళ్తున్నాయి. ఆ సమయంలో ఉన్నట్టుండి భారీ బండరాళ్లు కొండపై నుంచి జారుకుంటూ ట్రక్కులపై పడ్డాయి. ఈ ఘటనలో రెండు ట్రక్కులు పూర్తిగా నుజ్జునుజ్జయ్యాయి. అయితే, అదృష్టవశాత్తూ ట్రక్కు డ్రైవర్లిద్దరూ ప్రాణాలతో బయటపడ్డారు. మరోవైపు బండరాళ్లు అతివేగంగా వచ్చి రోడ్డుపై పడటంతో ఆ రహదారి కొంతభాగం పూర్తిగా ధ్వంసమైంది. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. వందలాది రాళ్లు కొండలపై నుంచి జారుకుంటూ రోడ్డుపై పడ్డాయి. దాదాపు నాలుగు గంటలపాటు శ్రమించి అధికారులు రోడ్డును క్లియర్ చేశారు. అయితే, ప్రమాదానికి గల కారణాలు మాత్రం తెలియరాలేదు. ఈ మేరకు అధికారులు దర్యాప్తు చేపడుతున్నారు. మరోవైపు బండరాళ్లు వాహనాలపై పడుతున్న దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

# పాక్ 24వ ప్రధానిగా షెహబాజ్ ప్రమాణ స్వీకారం



ఇస్లామాబాద్: పాకిస్థాన్ 24వ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. దేశాధ్యక్షుడు అరిఫ్ అల్వీ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి నవాజ్ షరీఫ్, మాజీ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి, పీపీపీ చైర్మన్ బిలావాల్ భుట్టో హాజరయ్యారు. అధ్యక్ష భవనంలో ఈ ప్రమాణస్వీకారోత్సవం జరిగింది. పీఎంఎల్-ఎన్, పీపీపీ మధ్య అధికారం కోసం డీల్ జరిగిన తర్వాతే ప్రధానిగా షెహబాజ్ ప్రమాణం చేశారు. కొత్తగా దేశాధ్యక్ష బాధ్యతలను అసిఫ్ అలీ జర్దారి చేపట్టనున్నారు. గతంలోనూ షెహబాజ్ పాక్ ప్రధానిగా చేశారు. ఏప్రిల్ 2022 నుంచి ఆగస్టు 2023 వరకు ఆయన తొలిసారి ప్రధాని బాధ్యతలను నిర్వర్తించారు. గత నెలలో జాతీయ అసెంబ్లీకి ఎన్నికలు జరిగిన నేపథ్యంలో ఇప్పుడు మళ్లీ కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ప్రధానిగా ఇవాళ బాధ్యతలకు చేపట్టడానికి ముందు .. షెహబాజ్‌కు గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు.

## అమెరికాలో మరోసారి కాల్పులు.. నలుగురి మృతి


వాషింగ్టన్: అమెరికాలో మరోసారి కాల్పుల ఘటన కలకలం రేపింది. ఓ బహిరంగ వేడుకపై గుర్తుతెలియని వ్యక్తులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో నలుగురు మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం... సెంట్రల్ కాలిఫోర్నియాలోని కింగ్ సిటీలో ఏర్పాటుచేసిన ఓ అవుట్‌డోర్ పార్టీకి పలువురు హాజరయ్యారు. అంతలోనే ముసుగులు ధరించి, కారులో అక్కడికి చేరుకున్న ముగ్గురు దుండగులు ఒక్కసారిగా వారిపై కాల్పులకు తెగబడ్డారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తీవ్రంగా గాయపడిన నలుగురిని ఆస్పత్రికి తరలించగా... చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందారు. అనంతరం దుండగులు అదే కారులో పరారయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు... నిందితులను పట్టుకునే దిశగా గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# కాలిఫోర్నియాను కప్పేసిన మంచు

**జనజీవనానికి ఆటంకం**




వాషింగ్టన్: అమెరికాలోని కాలిఫోర్నియాలో మంచు బీభత్సం సృష్టిస్తోంది. చలి గాలులు, మంచు తీవ్రతతో ఆ ప్రాంతమంతా పూర్తిగా గడ్డ కట్టుకుపోయే పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని పర్వత ప్రాంతాలు, ప్రధాన నగరాల రహదారులు మంచుతో నిండిపోవడంతో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. విద్యుత్తు సేవలకు అంతరాయం కలుగుతోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సియెర్రా నెవాడా పర్వతాల్లో ఆదివారం 30 సెంటీమీటర్ల కంటే ఎక్కువగా మంచు కురిసినట్లు అంచనా. మంచు తుపాను కారణంగా నెవాడాలోని ప్రధాన రహదారిని గతవారం మూసివేశారు. పర్వతప్రాంతాల్లో అవలాంచి సంభవించే ప్రమాదం ఎక్కువగా ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి. అధిక గాలులు, మంచు ప్రభావంతో కోల్‌ఫాక్స్, నెవాడా స్టేట్ లైన్ మధ్యనున్న అంతరాష్ట్ర 80ను మూసివేశారు. పర్వత ప్రాంతాల్లో గంటకు 72 కిలోమీటర్ల వేగంతో చలిగాలులు వీస్తున్నట్లు జాతీయ వాతావరణ సర్వీసు వెల్లడించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరింది. సోడా స్ప్రింగ్స్, షుగర్ బౌల్, ఇతర పర్వత పట్టణాల్లో శుక్రవారం రెండు మీటర్ల కంటే ఎక్కువ మంచు కురిసింది. ప్రమాదకర పరిస్థితుల నేపథ్యంలో 'యోస్‌మైట్ నేషనల్ పార్క్‌ను మూసేశారు. కొన్ని ప్రాంతాల్లో మంచు తుపాను తగ్గుముఖం పట్టినప్పటికీ... మళ్లీ ఇవి సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. భారీ మంచు కారణంగా ఉత్తర కాలిఫోర్నియాలో వేల గృహాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.


బీసీ సోదరులారా..
లక్షలాదిగా తరలిరండి!
జయహో
బీసీ
అని గర్జించండి!!
తేదీ : మార్చి 5, 2024
స్థలం : మంగళగిరి
ప్రత్యేకతలు: దేశంలోనే
అతి పెద్ద బీసీ మహాసభ
ప్రత్యేక డిక్లరేషన్‌ను సమర్పించనున్న
54 సాధికారిక కమిటీలు
తెలుగుదేశం అధినేత
నారా చంద్రబాబు నాయుడు గారిచే
బీసీ డిక్లరేషన్ ప్రకటన
జయహో బీసీ మహాసభను విజయవంతం చేయండి
బీసీ అంటే తెలుగుదేశం... తెలుగుదేశం అంటే బీసీ అని చాటండి